జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

సోమవారం | 20-1-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 222 పేజీలు: 4 వెల : రూ.7



## పలాసలో ఆగని ..
# ప్లాస్టిక్ వ్యాపారం

- కాశీబుగ్గలో కోట్లలో విక్రయాలు
- రాజస్థాన్‌కు చెందిన వారి సహాయం
- అధికారులు మారినా చర్యలు నిల్
- స్థానిక అధికారుల చేతివాటం

**(పలాస)**

పలాసలో అక్రమ ప్లాస్టిక్ బిజినెస్ యదేచ్ఛగా సాగుతున్న స్థానిక అధికారులు చర్యలు లేవని పర్యావరణ వేత్తలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. నిషేధ ప్లాస్టిక్ బిజినెస్ పలాస లో కొట్లాది రూపాయలు అక్రమ వ్యాపారం జరుగుతున్న చర్యలు లేకపోవడం అధికారులు చేతివాటమేనని స్థానికులు వాపోతున్నారు.

రాజస్థాన్ నుంచి కొందరు ఇక్కడ కొన్ని వ్యాపారాలు చేస్తూ ఈ అక్రమ ప్లాస్టిక్ బిజినస్ ఇక్కడ జరిగేందుకు ఇక్కడ పెద్ద తంతు నడుపుతున్నారు. ప్రతి వారములో రాత్రి వేళల్లో ఈ అక్రమ ప్లాస్టిక్‌ను లారీల ద్వారా ఇక్కడ కు భారీ ఎత్తున ఇక్క డకు దిగుమతి చేసుకుంటున్నారు. స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి ఇలా చేస్తే .వాతావరణ మార్పులు, పర్యావరణ కాలుష్యం నేడు మానవాళికి ముప్పుగా మారే ప్రమాదంలో ఉన్న అధికారులు తమకేమీ పట్టని చందంగా చోద్యం చూస్తూ ఉన్నారని పట్నవాసులు గొగోలు పెడుతున్నారు . వీటిపై జరుగుతున్న చర్చల్లో ప్లాస్టిక్ కాలుష్యం, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి.

ఐక్యరాజ్యసమితి గణాంకాల ప్రకారం. ఏటా ప్రపంచ వ్యాప్తంగా ఒకటి నుంచి ఐదు ట్రిలియన్ టన్నుల ప్లాస్టిక్ బ్యాగ్‌లను ఉపయోగిస్తున్నారు. ఒక గంటలో ఉపయోగించిన ప్లాస్టిక్‌ను తాడులా కడితే మన భూమిని ఏడుసార్లు చుట్టొచ్చు. వీటిని కుప్పగాపోస్తే ఫ్రాన్స్ విస్తీర్ణంలో రెండింతల భూభాగం కావాలి.

ప్లాస్టిక్ బ్యాగులు, ఫుడ్ ప్యాకేజీ కంటెయినర్లు పర్యావరణంలో కలిసేందుకు ఒక్కోసారి వెయ్యేళ్ల వరకు పడుతుంది. ప్లాస్టిక్ పదార్థాల్లో స్టైరీన్, బెంజీన్ లాంటి విషపూరిత రసాయనాలుంటాయి. ఇవి కాన్సర్ ముప్పును పెంచుతాయి. నాడీవ్యాధులు, శ్వాసకోస, ప్రత్యుత్పత్తి సమస్యలు, కిడ్నీ, కాలేయ రుగ్మతలకు దారితీస్తాయి. నేల, నీటిలో కలిసే సమయంలో ఇవి కొన్ని హానికర రసాయన పదార్థాలను విడుదల చేస్తాయి. దీంతో ఆ ప్రాంతంలో పండించే పంటలతోపాటు జల వనరులూ కాలుష్యం అవుతాయి. జలచరాల ప్రాణాలకూ ఇవి ముప్పు తెచ్చిపెట్టే ప్రమాదం కరంగా మరిన నిషేధం అక్రమ ప్లాస్టిక్ పై ఇక్కడ అధికారులు చర్యలు తీసుకోవాలని పలు సంఘాలు కోరుతున్నాయి.



## ఘోర రోడ్డు ప్రమాదం..
# ఇద్దరి మృతి

- ● ఇచ్ఛాపురం వద్ద రెండు బైక్‌లు ఢీ కొన్న ఘటనలో మరో ఇద్దరికి తీవ్ర గాయాలు
- ● ఒకరికి స్వల్ప గాయాలు

**ఇచ్ఛాపురం, జనవరి 19 (వార్త):** ఇచ్ఛాపురం మున్సిపాల్టీ పరిధి సంతపేట జంక్షన్ భువనేశ్వరి అమ్మవారి ఆలయ సమీపంలో ఆదివారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొట్టిన ఘటనలో ఒడిశాకు చెందిన ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, సోంపేటకు చెందిన ముగ్గురు యువకులు తీవ్ర గాయాల పాలయ్యారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఒడిశాలోని బొనసల గ్రామానికి చెందిన ఇసురు వినోద్‌రెడ్డి(24), పాత్రపూర్ బురద గ్రామానికి చెందిన బమ్మిడి కార్తీక్(24)తో కలిసి పనుల నిమిత్తం బైక్‌పై ఆదివారం ఇచ్ఛాపురం వచ్చారు. పనులు ముగించుకుని తిరిగి సాయంత్రం స్వస్థలానికి వెళ్తుండగా, అదే సమయంలో సోంపేట మండలం మాకన్నపురం గ్రామానికి చెందిన చిత్రాడ రమేష్, తాళభద్ర గ్రామానికి చెందిన హనుమత్‌పల్లి కార్తీక్, చిత్రాడ సిద్దార్థ ఒకే బైక్‌పై మండపల్లిలోని బంధువుల ఇంటికి వస్తున్నారు. అయితే ఇచ్ఛాపురంలోని భువనేశ్వరి అమ్మవారి ఆలయ మలుపు వద్ద అతి వేగంతో వస్తున్న ఒడిశా వాసుల బైక్ రోడ్డు డివైడర్‌ను ఢీకొని, వీరిని బలంగా ఢీకొట్టింది. దీంతో ఒడిశా వాసులిద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. మాకన్నపురం గ్రామానికి చెందిన చిత్రాడ రమేష్‌కు కాళ్లు, చేతులు విరిగి పోగా, కార్తీక్‌కు కాలు విరిగిపోయింది. సిద్దార్థ్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులు ఇచ్ఛాపురం సీహెచ్‌సీలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.





ఘటనా స్థలి వద్ద పడి ఉన్న బైక్



తీవ్రంగా గాయపడిన చిత్రాడ రమేష్, సిద్దార్థ్

# అమ్మో.. చలి..!

**మందస, జనవరి 19(వార్త):** చలి వణికిస్తోంది.. రాత్రి వేళల్లో 18 నుంచి 22 డిగ్రీల మధ్య వాతావరణం ఉండడంతో పాటు విపరీతంగా మంచు కురుస్తోంది. సంక్రాంతి దాటాక చలి తగ్గుతుందని అంచనా వేసినప్పటికీ, మరింత ఎక్కువైంది. సాయంత్రం నుంచే చలి ప్రారంభమవుతోంది. రాత్రి వేళల్లో అధికంగా ఉంటోంది. పగలు కూడా చలి స్థానికులను వణికిస్తోంది. కొన్ని ఇళ్లల్లో హీటర్లు వినియోగిస్తుండగా.. పేద కుటుంబాలు, గిరిజన ప్రాంతాల్లో వరి గడ్డి, కర్రలతో మంటలు వేసుకుని, చలి కాగుతున్నారు. పగటి వేళల్లో స్వెట్టర్లు, చలి దుస్తులు వేసుకుంటున్నారు. దుప్పట్లు, కంబలి కప్పుకొంటున్నారు. గ్రామీణ చలి ఎక్కువగా ఉండడంతో 10 నుంచి 11 గంటల వరకు మంటలు వేసుకుని, చలి నుంచి రక్షణ పొందుతున్నారు. మంచు విపరీతంగా కురుస్తుండడంతో వ్యవసాయ పనులకు అంతరాయం కలుగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## యరగాంలో రీసర్వే ప్రారంభం

**సరుబుజ్జిలి, జనవరి 19(వార్త):** యరగాంలో నిర్వహిస్తున్న రీసర్వే ప్రాజెక్ట్‌ను శాసన సభ్యులు కూన రవి కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పలు భూ సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించి, పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు శివ్వాల సూర్యం, మండల అధ్యక్షుడు అంబాల రాంబాబుచ, నందివాడ గోవిందరావు, తిరుమల, మండల తహసీల్దార్, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజాకవి యోగి వేమన

### -ఎమ్మెల్యే గొండు శంకర్
### -కలెక్టరేట్ లో ఘనంగా
### యోగి వేమన జయంతి

**శ్రీకాకుళం, జనవరి 19(వార్త):** యోగివేమన ప్రజాకవి, గొప్ప తాత్వికవేత్త అని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. కలెక్టరేట్ లో ఆదివారం యోగివేమన జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ యోగి వేమన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యోగి వేమన పద్యాలు ఎంత సరళంగా, స్పష్టంగా, అర్థవంతంగా ఉంటాయో ఆ పద్యాలకు ఉన్న ఆదరణ తెలియజేస్తుందన్నారు. విశ్వదాభిరామ వినురవేమ అనే మాట వినని తెలుగు వారు ఉండరని ఎమ్మెల్యే చెప్పారు. వానకు తడవని వారు, వేమన పద్యం చదవని వారు ఉండరనే నానుడి ఇప్పటికీ ప్రజల్లో ఉందని పేర్కొన్నారు. పామరులకు కూడా అర్థమయ్యే భాషలో పద్యాలు చెప్పి, ప్రజల్ని వేమన మెప్పించాడన్నారు. ఆటవెలదితో అద్భుతమైన కవిత్వం, అనంతమైన విలువ గల సలహాలు, సూచనలు, విలువలు, తెలుగు సంగతులు ఇమిడ్చారు వేమన అని వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, శిర రమణయ్య, జిల్లా అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



**జిల్లా పోలీసు కార్యాలయంలో..**



యోగి వేమన జయంతి సందర్భంగా ఆదివారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పి (అడ్మిన్) శ్రీ కెవి రమణ.. వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పి మాట్లాడుతూ సమాజంలోని అన్ని సమస్యలను భిన్న కోణాల్లో దర్శించి ఆ వైశిష్ట్యాన్ని వేమన తన పద్యాలలో ప్రదర్శించాడని కొనియాడారు.ఎంతో లోతైన భావాన్ని కూడా సరళమైన భాష, చక్కటి పద జాలం, ఉదాహరణలతో హృదయానికి హత్తుకునేలా వేమన పద్యాల రూపంలో సమాజానికి అర్థం అయ్యే రీతిలో చెప్పారని పేర్కొన్నారు. ఈ జయంతి వేడుకలో ఆర్మ్డ్ రిజర్వ్ డిఎస్పీ ఎల్. శేషాద్రి, ఆర్ఐ కె. నర్సింగా రావు, కార్యాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## బుడారసింగ్‌కి ఆర్టీసీ బస్సు నడపాలి!

■ ఎమ్మెల్యే అశోక్‌కు జాగృతి విజ్ఞప్తి

**సోంపేట, జనవరి 19(వార్త):** సోంపేట మండల కేంద్రం నుంచి పొత్తంగి మీదుగా బుడారసింగ్ గ్రామానికి పల్లె వెలుగు ఆర్టీసీ సర్వీసులు నడపాలని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందాలం ,అశోక్ బాబుకు కు సర్పంచ్ ప్రతినిధి, జాగృతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు రాంబుడ్డి గణపతి విజ్ఞప్తి చేశారు. ఆదివారం గ్రామస్తులు కలిసి ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేశారు. ఈ గ్రామానికి నేరుగా బస్సు సౌకర్యం లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సోంపేటలోని వివిధ ప్రభుత్వ ,ప్రయివేటు విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు , ఆస్పత్రులకు వెళ్లాల్సిన రోగులు ,నానా కష్టాలు పడుతున్నారని ఎమ్మెల్యే కు వివరించారు. అనేక వర్గాలకు చెందిన వారు అధిక సంఖ్యలో సోంపేట పచ ఆధారపడి ఉన్నారని, ఇక్కడి నుంచి ఆర్టీసీ సదుపాయం లేకపోవడంతో వారంతా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సత్వరమే స్పందించి బుడారసింగి సోంపేటల మధ్య ఆర్టీసీ సర్వీస్ ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో సంగారు జానకిరావు , జోగారావు , సంగారు రామస్వామి ,శివంగి సోమేశ్ కల్లేపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.ఆర్టీసీ అధికారులు తో మాట్లాడి ఆర్టీసీ బస్సు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు.

# ప్రతిభావంతులకు ఘన సన్మానం

**మందస, జనవరి 19(వార్త):** ఎంబీబీఎస్, ఐఐటీ, ఎన్ఐటీ, గ్రూప్ వన్, గ్రూప్ టూలకు ఎంపికాబడిన యాదవ కులానికి చెందిన విద్యార్థులు, వారి తల్లితండ్రులకు ఘనంగా సన్మానించారు. యాదవ ఎంప్లాయిస్ సొసైటీ (వైఈఎస్) గ్రూప్ ఆధ్వర్యంలో గ్రూప్ అధ్యక్షుడు దొక్కరి ధనుంజయమాస్టర్ అధ్యక్షతన మందస మండలం అంబుగాం పంచాయతీ పెద్దలింబుగం గ్రామంలో యాదవ కుల కుటుంబంలో ఎంబీబీఎస్, ఐఐటీ, ఎన్ఐటీ, గ్రూప్ వన్, గ్రూప్ టూ సెలెక్ట్ అయిన విద్యార్థులు నర్తు హరికృష్ణ(ఎంబీబీఎస్), నర్తు మధులత (ఎంబీబీఎస్), మద్దిలి ప్రియాంక(ఎంబీబీఎస్), కడమటి లోకేష్(ఎంబీబీఎస్), పిలక దివ్యాంజలి(ఎంబీబీఎస్), కర్రి రాజేష్(ఎంబీబీఎస్), బంగారు రాజగిరి(ఐఐటి), కడియాల నిఖిల్(ఐఐటీ), కొల్లి రాహుల్(ఐఐటీ), బందాపు శ్రీనిధి(ఇండియన్ నేవీ), మండల రేష్మ, మండల సుష్మలతో పాటు వారి తల్లిదండ్రులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా



మందస మండలం ఎంపీపీ దొక్కరి దానయ్య, ఎక్స్ జెడ్పీటీసీ సభ్యుడు అందాల శేషగిరిరావు, ఎక్స్ ఎంపీపీ ప్రతినిధి దాసరి తాతారావు, ఎంపీటీసీ ప్రతినిధి కొరికాన వల్లభరావు, సర్పంచ్ ప్రతినిధి కరగాన వాసు, యాదవ ఎంప్లాయిస్ సొసైటీ గ్రూప్ కోశాధికారి కొర్రాయి రామారావు మాస్టారుతో పాటు ఉపాధ్యాయులు పూస రమణ, దొక్కరి జనార్దన్, దాసరి ఈశ్వరావు, మామిడి శ్రీనివాసరావు, యాదవ ఎంప్లాయిస్ సొసైటీ గ్రూపులో ఉన్న టీచర్స్, లింబుగాం గ్రామ పెద్దలు బతకల చంద్రయ్య, సాలిన లక్ష్మీనారాయణ, పులారి హరికృష్ణ, తలగాన రాజశేఖర్, బదకల తివ్వయ్య పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్



**మందస, జనవరి 19(వార్త):** మందస పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జంతుశాస్త్ర అధ్యాపకుడు చింతాడ శరత్‌బాబు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఈ కార్యక్రమం నిర్వహించినట్టు శరత్ బాబు చెప్పారు. కళాశాల ప్రాంగణంను శుభ్రపరుస్తూ విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించినట్టు ఆయన తెలిపారు. ఆంధ్రరాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రరాష్ట్రముగా నిర్మాణం చేపట్టటానికి.. రేపటి పౌరులు సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చింతాడ శరత్ బాబుతో పాటు అధ్యాపకులు సోమేశ్వరరావు, బి.ప్రవీణ్ కుమార్, జి.వినయ్ కుమార్, సాప నరేష్, కె.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# గోవిందపురం అభివృద్ధికి కదిలిన యువ సైన్యం




**వజ్రపుకొత్తూరు, జనవరి 19(వార్త):** వాణిజ్య కేంద్రం పూండి గోవిందపురం శ్మశాన వాటిక పునరుద్ధరణకు రంగంలోకి దిగిన యువత సైన్యామని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు , మండల ప్రధాన కార్యదర్శి కర్ని రమణలు అన్నారు. వారు పిలుపు మేరకు కృష్ణార్జున యువ సైన్యం సభ్యులు ఆదివారం శ్రమదానం చేశారు. శ్మశానవాటిక పరిసర ప్రాంతాల్లో ఎన్నో సంవత్సరాలుగా ఉన్న అడవిని తలపించే ముళ్ల పొదలను, అధ్వాన ఉన్న రోడ్డుకు ఇరువైపులు ఉన్న పొదలను, కృష్ణార్జున సభ్యులు పారిశుద్ధ్యం పనులు చేపట్టారు .ఈ సందర్భంగా ఈశ్వరరావు రమణ మాట్లాడుతూ స్మశాన వాటికి వెళ్లడానికే వీలు లేకుండా ఉన్న ఇబ్బందుల నడుమ అంత్యక్రియలు నిర్వహించేందుకు మృతుల కుటుంబ సభ్యులు అవస్థలు పడేవారు అని, మా కృష్ణార్జున సభ్యులతో కలిసి జేసీబీతో పరిసరాలను శుభ్రం చేయడం జరిగిందని తెలియజేశారు. ప్రతి వ్యక్తికి అంతిమ వీడ్కోలు ఘనంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ స్మశానవాటికని త్వరలో అభివృద్ధి చేయడం జరుగుతుందని వారు చెప్పారు. అలాగే మరి కొద్ది రోజుల్లో ఈ పంచాయతీని అభివృద్ధి పదములో నడిపిస్తామని సభ్యులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గణేష్, విఘ్నేష్, చంద్రయ్య, నాగు, చినబాబు, మొఖలింగం, అప్పారావు, కామేష్, అప్పలస్వామి మరియు కృష్ణార్జున యువ సైన్యం సభ్యులు సారథి, ఈశ్వరరావు, క్రాంతి, మోహన్, వినోద్, తిరుపతి, బాలకృష్ణ, రమేష్, వెంకట్ రావు, కామేష్, వెంకటరావు, సింహాచలం, తిరుపతి, గోవింద తదితరులు పాల్గొన్నారు.

## 31న శ్రీసత్యసాయి విద్యా విహార తొలి అంతస్తు ప్రారంభం

**పలాస, జనవరి 19 (వార్త):** పలాస మండలం రామకృష్ణ పురము లోని శ్రీ సత్య సాయి విద్యా విహార్ స్కూల్ మొదటి అంతస్థు ను ఈనెల 31 న శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ ప్రారంభించ నున్నట్టు నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమం మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జే రత్నాకర్ ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారి అపారమైన కృపా కటాక్షలతో, స్వామివారి దివ్య సంకల్పముతో శ్రీ సత్యసాయి విద్యావిహార్ శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ ఆర్ జె రత్నాకర్ చేతుల మీదుగా జరిపించాలని, ప్రశాంతినిలయములో ఆర్ జె రత్నాకర్ కి స్వయంగా కలసి ప్రేమతో ఆహ్వానించడము జరిగింది. అతను సానుకూలంగా స్పందించిరు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవాసంస్థలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రఘుపాత్రుని లక్ష్మణరావు, ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ఉప అధ్యక్షులు తాళాసు శ్రీను, కార్యదర్శి మల్లా శరత్, బ్యాంకర్స్ కాలనీ కన్వీనర్ అల్లాడ ప్రసాద్ పాల్గొన్నారు.



# చరిత్ర భవిష్యత్ తరాలకు అందివ్వడానికే రచనలు

**మందస, జనవరి 19(వార్త):** భవిష్యత్ తరాలకు చరిత్రను అందివ్వడానికి రచనలు ఎంతో దోహదపడతాయని, ఇందుకోసం కృషి చేస్తున్నట్టు ప్రముఖ రచయిత మామిడి కోదండరావు అన్నారు. మందస పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉద్యమకారులు, ప్రాంతీయ చరిత్రలను మరచిపోతున్న తరుణంలో భవిష్యత్ తరాలు వీటిని మరిచిపోయే ప్రమాదం ఉందన్నారు. దీంతోనే సంబంధిత విషయాలు, ప్రజా ఉద్యమ నాయకులపై జీవిత చరిత్రలను పుస్తకాల రూపంలో అందిస్తున్నట్టు తెలిపారు. గిరిజనోద్యమ ప్రతిబింబం అనే పుస్తకాన్ని కామ్రేడ్ బమ్మిడి శ్రీరాముల ఉద్యమానుభవనాలను పుస్తక రూపంలో తీసుకువచ్చామన్నారు. అదేవిధంగా ఉ్యమపథంలో నా జ్ఞాపకాలు అనే పుస్తకాన్ని కామ్రేడ్ పాతిని కృష్ణమూర్తిమాస్టారు జీవితచరిత్ర పుస్తకరూపంలో తీసుకువచ్చామని, ఇవి భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. నది నా



అంతర్ముఖం పేరిట కవితలను ముద్రించామని, 54 కవితలను పొందుపరిచామన్నారు. మందస మండలంలోని చారిత్రాత్మక ప్రాంతాలు, ఉద్యమ సంబంధిత విషయాలతో, కవితలు పుస్తకంలో ఉన్నాయన్నారు. ఆధునికత పేరుతో చరిత్ర మరుగున పడకుండా ఉండేందుకు అభ్యుదయవాదులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. చిరిగిన చొక్కా తొడుక్కో... మంచి పుస్తకం కొనుక్కో. అనే ఓ మహనీయుడు చెప్పిన మాటలను గుర్తు చేశారు. ప్రతీ ఒక్కరూ పుస్తకాలను తప్పక చదవాలని కోరారు. మొబైల్ మోజులో పడి, పుస్తకం అంటే ఏమిటో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. పుస్తకాల ప్రాధాన్యత, వాటి విలువ ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. మరిన్ని పుస్తకాలు రచిస్తున్నామని, ఆయా ప్రాంతాలకు వెళ్లి, లోతుగా పరిశీలన చేస్తున్నామన్నారు. ఆయా ప్రాంతీయుల సహాయ, సహకారాలను కూడా తీసుకుంటామన్నారు. మందస(మంజూష) ఉద్యమాలకు నిలయమని, రాజులు, జమీందారులు పాలించిన ప్రాంతమన్నారు. జమీందారులపై తిరుగుబాటు మందసలోనే జరిగిందని గుర్తు చేశారు. సాసుమాన(వీర) గున్నమ్మ లాంటి వీరవనితలకు నిలయమన్నారు. తన రచనలకు చరిత్రను అందివ్వడానికి ఔత్సాహికులు సహకరించాలని కోరారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## పాడి రైతులు పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**మందస, జనవరి 19(వార్త):** పాడి రైతులు పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మందస, హరిపురం పశువైద్యాధికారులు డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్, డాక్టర్ కిల్లి ఉమాభారతి కోరారు. ఈ నెల 20నుంచి 31వ తేదీ వరకు జరిగే ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలోని పశుసంవర్ధక శాఖ సిబ్బందితో రెండు బృందాలు ఏర్పాటు చేసి, వివిధ గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం శిబిరాలను నిర్వహిస్తారన్నారు. పశువైద్య చికిత్సలు, గర్భకోశ వ్యాధులకు చికిత్స, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందులు పంపిణీ, పశువ్యాధి నివారణ పరీక్షలతో పాటు పాడి రైతులకు శాస్త్రీయ యాజమాన్యం పై అవగాహన కల్పిస్తారని తెలిపారు.



## జీడికి మద్దతు ధర కల్పించాలి

**పలాస, జనవరి 19 (వార్త):** మద్దతు ధర కల్పించి జీడి రైతాంగానికి ప్రభుత్వం ఆదుకోవాలిని పలువురు వక్తలు కోరారు. ఆదివారం వజ్రపు కొత్తూరు మండలం బైపల్లి గ్రామంలో కోనేరు కామేశ్వరరావు అధ్యక్షతన జీడి రైతుల సమావేశం నిర్వహించారు. జీడి మద్దతు ధర అంశంపై స్థానిక పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అసెంబ్లీలో ప్రస్తావించినప్పటికీ, కార్యరూపం ధరించి జీవో విడుదల కాలేదు. ప్రస్తుతం జీడి సీజన్ ప్రారంభం కానున్న తరుణంలో ఎన్నికల్లో జీడి రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసే దిశగా శాఖపరమైన చర్యలను ప్రారంభించాలని కోరారు. ఇదే అంశంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చన్నాయుడుతో జీడి రైతు ప్రతినిధులు చర్చలు జరుపుటకు స్థానిక ఎమ్మెల్యే గతంలో ఇచ్చిన మాట ప్రకారం చొరవ చూపాలని కోరారు. ఈ సమావేశంలో జీడిరైతు సంఘం కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్ తో పాటు కోనేరు రమేష్, బత్తిని లక్ష్మీనారాయణ, వాసుపల్లి సాంబమూర్తి, అంబటి రామకృష్ణ, కొర్ల హేమారావు చౌదరి, జోగి అప్పారావు తెప్పల చాణక్య, బొంపల్లి శివకుమార్, గుల్ల ఈశ్వరరావు, సానా కృష్ణారావు తామాడ పోలయ్య మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలాం ఎంపీటీసీ తండ్రి బలరాం మృతి



**సోంపేట, జనవరి 19 (వార్త):** సోంపేట మండలం ఉప్పలాం పంచాయతీ ఎంపీటీసీ మైలపల్లి నరేష్ తండ్రి మాజీ సర్పంచ్ మత్సకార నాయకులు మైలపల్లి బలరాం అనారోగ్యకారణాలతో ఆదివారం బట్టిగళ్లూరు స్వగ్రామం లో మృతి చెందారు. గతంలో గ్రామ సర్పంచ్‌గా , రేషన్ డీలర్ గా సేవలు అందించారు. సమాచారం తెలుసుకున్న సిరిమామిడి ,మామిడిపల్లి , తురక శాసనం, గొల్లవూరు పంచాయతీ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన వారు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## ఖర్గపూర్ లో తెలుగు నాటికల పోటీలు



**వజ్రపుకొత్తూరు/సోంపేట, జనవరి 19 (వార్త):** ప్రవాసాంధ్ర నవ్య కళాపరిషత్ జైహింద్ నగర్ ఖర్గపూర్ లో ఈనెల 18 , 19 తేదీలలో రెండు రోజులు పాటు నిర్వహించిన అఖిలభారత ఆహ్వాన నాటికి పోటీల్లో చత్తీస్గడ్ రాష్ట్రం తెలుగు మహా సంఘం ప్రతినిధి, నటుడు, దర్శకుడు, రచయిత, వజ్రపుకొత్తూరు మండలం కంబాలరాయుడుపేట వాసి లండ రుద్రమూర్తి న్యాయనిర్ణేతగా వ్యవహరించారని, కురుక్షేత్రం నాటికి దర్శకుడు ఎలమంచి పాపారావు తెలిపారు. ఈ పోటీలను ప్రముఖ సినీ నటుడు , వెల్లంకి నాగిరెడ్డి ,ప్రవాసాంధ్ర నవ్య కళా పరిషత్ ప్రధాన కార్యదర్శి కే సురేందర్ రెడ్డిలు ప్రారంభించారు. ఇందులో భిలాయికి చెందిన పాపారావు దర్శకత్వంలో ప్రదర్శించిన కురుక్షేత్రం, మతమా,మానవత్వమా , నాటకమా నమస్తే ,కొత్త తరం కొడుకులు, ఉడుతా ఉడుతా ఊత్ , ఓ కాశీ వాసి రావయ్యా , పులికాలం ,అనే నాటికలు ప్రదర్శించారు.ఈ నాటికలకు రుద్రమూర్తి న్యాయ నిర్ణేతగా వ్యవహరించే అవకాశం దక్కడం పట్ల భిలాయి తెలుగు సంఘాలు , మత్స్యకార సంఘాలు అభినందించాయి. ఈ సందర్భంగా కళాకారులు డాక్టర్ కుమార్ నాయక్, తెప్పల కృష్ణమూర్తి, అభ్యుదయ ఆంధ్ర హయ్యర్ సెకండరీ పురేనా భిలాయ్ స్కూల్ ప్రిన్సిపాల్ మొరుపల్లి బాబూరావు అభినందించారు.

# ఆహ్లాదకరంగా పాలకొండ రోడ్డు

**-ఎమ్మెల్యే శంకర్**
**-అభినందించిన వర్తకులు**



**శ్రీకాకుళం, జనవరి 19(వార్త):** శ్రీకాకుళం నగరంలో పాలకొండ రోడ్డు నందు చేస్తున్న అభివృద్ధి పనులపై ఆ మార్గంలో ఉన్న వర్తకులు పెద్ద సంఖ్యలో ఆదివారం క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు గొండు శంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా పలువురు వర్తకులు తన అభిప్రాయాలను శాసనసభ్యునికి తెలియజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన శాసనసభ్యులు అందరి ఆమోదంతో మరింత ఆహ్లాదకరంగా తయారు చేసేందుకు కృషి చేద్దామని తెలిపారు. కొందరు వార్తలు సెంటర్ పార్కింగ్ పెడితే బాగుంటుందని తెలియజేయగా కళింగపట్నం శ్రీకాకుళం పార్వతీపురం సిఎస్పి రోడ్డు ఎస్ హెచ్ వన్ గా ఉన్న ఈ రహదారిలో 60 అడుగులు పైబడిన ప్రతి రహదారి మార్గంలో కూడా సెంటర్ పార్కింగ్ ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉన్నదని రోడ్డు నిబంధనల ప్రకారం సెంటర్ పార్కింగ్ అందరికీ ఆమోదయోగ్యంగా తయారుచేసి, మరింత తేజవంతమైన విద్యుత్ దీపాలతో అభివృద్ధి చేద్దామని, పర్యావరణహితమైన ఆహ్లాదకరమైన మొక్కలను నాటి అందరూ ఆమోదంతో అభివృద్ధికి చర్యలు తీసుకుందామని తెలియజేశారు. పాలకొండ రోడ్డు వర్తకులు శ్రీకాకుళం శాసనసభ్యులు శంకర్ ను దుశ్శాలువతో సత్కరించారు. అభివృద్ధికి సహకరించిన వర్తకులు అందరికీ అభినందించవలసిన బాధ్యత ఉన్నదని శాసనసభ్యులు పేర్కొన్నారు. సందర్భంగా పలువురు శ్రీకాకుళం పట్టణ ప్రముఖులు వివిధ రంగాల వర్తక వాణిజ్య వ్యాపార ప్రముఖులు పాల్గొన్నారు.

# వాలీబాల్ విజేత పూండి సచిన్ స్పోర్ట్ క్లబ్



**వజ్రపుకొత్తూరు, జనవరి 19 (వార్త):** కారి రాజు తులసమ్మ హిందూ సనాతన ధర్మశీ సేవా ట్రస్ట్ ఛైర్మన్ కారి గోవింద రాజు ఆధ్వర్యంలో వజ్రపుకొత్తూరు మండలం కంబాలరాయుడు పేటలో నిర్వహించిన వాలీబాల్ పోటీలు ఆదివారం ముగిసాయి. ఈ పోటీలలో 18 టీంలు పాల్గొనగా ప్రథమ ,ద్వితీయ ,బహుమతులు ఇదే మండలం పూండికి చెందిన సచిన్ స్పోర్ట్స్ క్లబ్ కైవసం చేసుకోగా, టెక్కలి అంబెడ్కర్ కోలనీ ద్వితీయ స్థానం పొందింది. విజేతలకు ట్రోఫీలతో పాటు ప్రైజ్ మనీ గ్రామ పెద్దలు సమక్షంలో ఆదివారం రాత్రి అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆర్థికంగా సహకరించిన కారి రాజు తులసమ్మ హిందూ సనాతన ధర్మ%శీ% ట్రస్ట్ ఛైర్మన్ కారి గోవింద రాజు అలాగే గ్రామ సిమెన్స్ అసోసియేషన్, మరియు అల్తాడ వాస్తవ్యులు గుంటు విజయ ఆర్థికంగా సహకరించిన వారికి గ్రామ సంఘం, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ టోర్నమెంట్ ఇంత విజయవంతంగా నిర్వహించిన గ్రామ స్పోర్ట్స్ యూత్ కి గ్రామ సంఘం ప్రత్యేక దన్యవాదాలు తెలిపింది. ఈ కార్యక్రమంలో శ్రీ పాండురంగ సోదర సంఘం అధ్యక్షులు, తోలాడ గురునాధం , సభ్యులు, సర్పంచ్ వంక చిరంజీవి, మాజీ సర్పంచ్ కంబాల దానేసు , మత్సకార అధ్యక్షులు, సభ్యులు, పెద్దలు, గ్రామ యూత్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మడ్డువలస కాల్వలు నిర్వీర్యం

**(వంగర)**

మడ్డువలస ప్రాజెక్ట్ కాల్వలు పూర్తిగా నిర్వీర్యం అయినట్లు కనిపిస్తున్నాయి. ఇదికాల్వా, మెరక గుడ్డే అన్న చందంగా రీతిలో తయారైంది. ఎడమ ప్రధాన కాల్వ పూడిక తీత పనులు మడ్డువలస అదికారులు కొన్నేళ్లుగా పూర్తిగా పట్టించుకోవటం లేదన్న ఆరోపణలున్నాయి. కాలువ నిండా గడ్డీ, మొక్కలు, చెత్తా చెదారంతో పూర్తిగా ఆకారం కోల్పోయి నీరు కూడా వెళ్లలేని దుస్థితిలో కాల్వ ఆకారం పూర్తిగా కోల్పోయింది.ఇలా ఈ కాల్వ తయారు కావటానికి కాలువ నిర్మాణ సమయంలో నాటి ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యం. కాల్వను ఎత్తుపల్లాలుగా నిర్మించటం వల్ల నే ఈ ఎడమ ప్రధాన కాల్వకు పట్టిన గ్రహణంగా చెప్పక తప్పదు. దీంతో ఆయకట్టు పొలాలకు నీరు సకాలంలో, సక్రమంగా అందక రైతులు తీవ్ర ఆందోళన, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రధాన కాల్వఅంతా పూర్తిగా గడ్డి,చెత్తా చెదారంతో నిండిపోయింది. దీంతో ఒక్క మగ్గూరు గ్రామం బౌండరీ వరకూ కాల్వ ద్వారా ఆయకట్టు పంటపొలాలకు కొంత మేర సాగు నీరు అందటానికి కాల్వ పూడుకను తొలగిస్తే అవకాశం ఉంటుందే తప్ప, మిగతా ఓనెఅగ్రహారం, సంగాం గ్రామాలకు సంబందించిన పంట భూములకు కాల్వ నుండి నీరు సకాలంలో చేరటం లేదని ఆయకట్టు రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి ప్రధాన కారణం కాల్వ మొదటి భాగంలో కిలోమీటరు వరకూ పూర్తిగా అప్పట్లో లోతుగా నిర్మించటం వళ్ళను, అంతేకాకుండా కొంత వరకూ కాల్వలోపల ఎత్తు పల్లాలుగా (తయారై) ఉండటం వల్ల,ఈ కాల్వలో నిత్యం నీరు నిల్వ ఉండటం వల్ల మొత్తం కాల్వ మొక్కలు, గడ్డి, చెత్తాచెదారంతో పూర్తిగా నిత్యం నిండిపోవడంతో నీరు కాల్వ కింద నున్నటువంటి ఈ రెండు గ్రామాల ఆయకట్టు భూములకు సకాలంలో నీరు అందటం లేదని ఆయకట్టు రైతులు ఆ వేదన వ్యక్తం చేస్తున్నారు. అదే కాల్వ నిర్మాణం సమయంలో సక్రమంగా నిర్మాణ పనులు చేసి ఉండి ఉంటేఇపుడు రైతులకు నీటి బాధలు తప్పేవని, ఇలా అప్పట్లో నిర్మాణం



చేపట్టటం వల్లను ఈ దుస్థితి ఏర్పడిందని రైతులు అంటున్నారు. ఇప్పటికైనా ప్రధాన కాల్వ పూడుక తొలగింపు, కాల్వలో ఎత్తుపల్లాలు లేకుండా చూడాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు కల్పించుకొని కాల్వల్లో పూడికతీత పనులు చేపట్టి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ,నాలుగు గ్రామాలైన ఆయకట్టు రైతులు కోరుతున్నారు. లేనిఎడల రైతులకు సాగు నీటి కష్టాలు తొలగవని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మడ్డువలస ఇంజనీరింగ్ అధికారులు రైతుల కోసం ఏం చేస్తారన్నది రైతులు వేయికళ్లతో వేచి చూడాల్సిందే.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**మెళియాపుట్టి, జనవరి 19 (వార్త):** చాపర జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1989-90 విద్యా సంవత్సరంలో పదోతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక మరో సంక్రాంతి పండగలా సందడి సందడిగా ఆదివారం నాడు నిర్వహించారు. 35 సంవత్సరాల ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకుని, అప్పట్లో చేసిన అల్లరి చేష్టలు, ఆటపాటలు, ఆనంద సమయాలను గుర్తు చేసుకుని సంతోషంగా గడిపారు. అలాగే వివిధ పోటీల్లో పాల్గొని సందడి చేశారు. అప్పట్లో తమకు నేర్పించిన ప్రకాశరావు మాస్టారు, లోకనాథం మాస్టారు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డి ఏ స్టాలిన్ మాస్టర్, తుకారం మాస్టరు, తదితర పలువురు ఉపాధ్యాయులను దుశ్శాలువలు కప్పి, పుష్ప గుచ్ఛాలతో సన్మానించి వారి ఆశీస్సులను సైతం తీసుకున్నారు.

35 సంవత్సరాల తర్వాత కలిసిన ఈ ఆత్మీయ కలయికలలో వేరువేరు ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ ఈనాటికి ఇక్కడికి చేరుకోవాలని తలంపుతో ఏర్పాటు చేసి, ఆత్మీయ పలకరింపులతో ఒకరినొకరు ఆలింగనం చేసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూనే ప్రస్తుతం ఎవరు, ఎక్కడ ఏం చేస్తున్నారు, తదితర వివరాలను ఒకరికొకరు తెలియపరచుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు మాడుగుల రమేష్, అనపాన మురళీమోహన్ రెడ్డి, మాడుగుల శ్రీనివాసరావు, మారం పాల్గొనరావు, కుమారస్వామి, గంగాధర్, ఋషి, తేజేశ్వరరావు, గిరిజ, లాలాక్షి, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546